24-4-1992 శుక్రవారం 14 పేజీలు సంపుటి :63 సంచిక :17 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 18

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

కలర్ ఆటో జెరాక్స్
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
నెల్లూరు ఫోన్ : 23649
లామినేషన్ సౌకర్యము కలదు

# ఉద్వాసన ఖాయం!

( హైదరాబాదు ప్రతినిధి )

రాష్ట్ర మంత్రి వర్గంలో మార్పులు , కొందరికి ఉద్వాసనలు ఖాయమని తెలుస్తున్నది! వార్త వ్రాసే సమయానికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళివున్నారు. మంత్రి వర్గంలో మార్పులకు అధిష్టాన వర్గం గ్రీన్ సిగ్నల్ కోసం ప్రయత్నిస్తున్నారు. సోలంకీ బొఫోర్సు ఉదంతంతో చిరాకుగా వున్న ప్రధానమంత్రి ఈ విషయం చర్చిస్తారో లేదో తెలియదు. ఇప్పటికిప్పుడు అవకాశం లేకుంటే మరొక సారి ఢిల్లీ వెళ్ళి అయినా అనుమతి తెచ్చుకోవడం ఖాయం. మంత్రి వర్గంలో మార్పులకు ముఖ్యమంత్రి ఒక స్థిర నిర్ణయానికి వచ్చేశాడని అంతరంగికుల భోగట్టా. ప్లీనరీ విజయంతో పార్టీపై జనార్ధన రెడ్డి పట్టు బలపడింది. ఢిల్లీనాయకులు సానుకూల పడ్డారు. ఎర్రగావున్నపుడే ఇనుమును వంచాలనే సామెత ప్రకారం, అదృష్టం తోసుకొని వస్తున్న సమయంలోనే అసమ్మతి న్యూసెన్స్ వదిలించు కోవాలన్నది ముఖ్యమంత్రి తలంపు. పదవిలోకి వచ్చిన ఈ ఏడాదిన్నర కాలంలో పలు పర్యాయాలు పలువురు మంత్రులు ముఖ్యమంత్రి పట్ల అవాంఛనీయ ధోరణిలో ప్రవర్తించారు. రాజీనామా కాగితాలతో బెదిరించారు. కొందరు మంత్రులు బహిరంగంగా అసమ్మతి కార్యక్రమాలలో పాలు పంచుకుంటున్నారు. ఇంకొందరు మంత్రులు తమ శాఖలను తామే నిర్వహించుకోలేని బలహీన స్థితిలో వున్నారు. అటువంటి వారందరినీ ఒకచూపు చూడడానికి మంత్రి వర్గంలో మార్పులని పరిశీలకుల అభిప్రాయం. ఈ చర్యకు ఇది సరైన సమయం కూడా! రాజ్యసభ ఎన్నికలు ముగిశాయి; అసెంబ్లీ సమావేశాలు పూర్త య్యాయి. పిసిసిలో హనుమంత రావు వాపుదెబ్బ తిన్నారు; వర్కింగ్ కమిటీ ఓటమితో రాజశేఖరరెడ్డి ఖంగుతిన్నారు. ప్లీనరీ సూపర్ సక్సెస్ అయింది. ఎటు చూసినా వాతావరణం అను కూలంగానే వుంది. మాటవినని మంత్రులను మట్టికరిపిస్తే, రాజకీయ రణరంగంలో ముఖ్యమంత్రికి రణశేషం మిగలదు. పరిపాలనపై మనసు పెట్టి పనిచేసే సావకాశం లభిస్తుంది!

ఉన్న వారిలో కొందరికి ఉద్వాసన చెప్పడంతోపాటు, లేనివారిలో కొందరిని అందలమెక్కించే ఆలోచనా

కొరవ 8 పేజీలో

## జి.ప్ర.ప. ఛైర్మన్లకు పునర్జన్మ

రాష్ట్రంలోని జి.ప్ర.ప. ఛైర్మన్లు మండల అధ్యక్షులకు హైకోర్టు పునర్జన్మ ప్రసాదించింది. ఎన్నికలు జరిగే వరకు తమను పదవుల్లో కొనసాగనివ్వాలని వారు చేసిన అభ్యర్ధనపై నెలరోజుల పాటు పదవీ కాలం పొడిగిస్తూ, నవంబర్‌లో ఎన్నికలు జరపాలని నిర్దేశిస్తూ తీర్పు చెప్పింది హైకోర్టు. మునిసిపల్ ఛైర్మన్లకు మాత్రం ఈ తీర్పు వర్తించదు. వారి ఎన్నికలు అక్టోబరు లోగా జరగాలి!

## సినిమా సూర్యుడు అస్తమించాడు!



భారత సినీ ప్రపంచంలో హఠాత్తుగా కారు చీకటి క్రమ్ముకొన్నది. మూడున్నర దశాబ్దాలకు పైగా తన తేజో కిరణాలతో కళ్ళు చెదిరే వెలుగులు ప్రసరించిన ఒక సూర్యుడు అస్తమించాడు. సత్యజిత్‌రే కన్ను మూశారు. తన ఒక్కడి కృషితో భారత చలన చిత్ర కీర్తి పతాకాన్ని హిమోన్నత శిఖరాలపై రెపరెప లాడించిన ఒక కళాస్రష్ట కనుమరుగై నాడు!

23 తేది సాయంత్రం కలకత్తాలోని ఒక నర్సింగ్ హోమ్‌లో అంతిమశ్వాస విడిచారాయన. సత్యజిత్‌రే చాలా అదృష్టవంతుడు కడ దశలో ఆయనకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు నిచ్చింది. ఆస్కార్ అవార్డు లభించింది. ఏ భారతీయ కళా కారుడికీ లభించని అత్యున్నత గౌరవ పురస్కా రాలివి.

సినిమాల ద్వారా సామాజిక సందేశాలను అందివ్వడంలో, సమాజాన్ని చైతన్య వంతం చేయడంలో సత్యజిత్ రేది సాటిలేని ప్రతిభ ఆయన తీసిన చిత్రాలు భారతీయులనే కాదు, ప్రపంచ అభ్యుదయ భావుకు లందరినీ ప్రభావితం చేశాయి. తెరపై ఆ చిత్రాలు కదలాడినంతవరకు రే చిరంజీవి!

ESTD: 1983

PHONE: 23538

NELLORE CENTRAL SCHOOL NELLORE

# నెల్లూరు సెంట్రల్ స్కూలు

రోహిణి నగర్ ( ముత్తుకూరు రోడ్డు )
నెల్లూరు - 524 004 (AP)
(సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ వారి అనుబంధ సంస్థ)

*1992 - 93 విద్యాసంవత్సరమునకు*

*Jr. KG. మరియు S.K.G. తరగతులకు అడ్మిషన్లు ప్రారంభమైనవి.*

*I నుండి VI తరగతుల ప్రవేశము కొరకు అప్లికేషన్లు 1.5.92 నుండి ఇవ్వబడును.*

బాలబాలికలకు హాస్టలు సౌకర్యము కలదు.

నెల్లూరు పట్టణములో నివసించు విద్యార్థులకు బస్సు సౌకర్యము కలదు.

– K S RAO
Correspondent

# పినాకిని తీరం

## పి.వి. పొరపాటు చేశారు!

కాంగ్రెస్ కార్యవర్గంలో పది స్థానాలకు రెండు దశాబ్దాల అనంతరం తీవ్రంగా ఎన్నిక జరగడం తిరుపతి ప్లీనరీ విశిష్టత; ప్రధానిగానే కాదు కాంగ్రెస్ అధ్యక్షుడుగా తానను సరిస్తున్న నూతన మార్గాలతో ఆయన నాయకత్వానికి వన్నె తెచ్చింది. ఎన్నిక పద్ధతిని ప్రవేశపెట్టడమే కాదు— సభ్యుల వారిని గమనించే, లేక సహజ స్వభావం వల్లనే – ఎన్నికలలో తాటస్థ్యం వహించడం ఈ రోజులలో అపూర్వమైన విషయం. కాంగ్రెస్ అంతరంగిక వ్యవహారాలకు సంబంధించి పి.వి. ధైర్యంగా ప్రవేశ పెట్టిన ఈ ఆరోగ్యకర విధానానికి సంతోషపడని వారు లేరు. అభినందించని వారు లేరు.

అంత వరకు బాగానే వుంది. కాని ఎన్నికలకు తానే ఆదేశించి, ఎన్నికలు జరిగే వరకు మౌనం వహించి, తీరా ఎన్నికలు పూర్తి అయిన తర్వాత హరిజన గిరిజనాది బలహీన వర్గాల వారికి అందులో ప్రాతినిధ్యం లేకపోవడానికి నొచ్చుకుంటూ, అన్నిటిలో మనం రిజర్వేషన్లు కల్పించడం లేదా అని ప్రశ్నిస్తూ, ఆ లోటును తన నామినేషన్‌లో భర్తీ చేయగలనని అక్కసుగా చెప్పడంలో ఆయన భావమేమిటి? తాను బలహీన వర్గాల వారిని ఎన్నుకోమంటే పెడచెవిని పెట్టి విద్వేషంగా వ్యవహరించిన వారు వున్నారా? అసలు కార్యవర్గ సభ్యత్వాలలో రిజర్వేషన్లు వున్నాయా? వుంటే తదనుగుణంగాజరిగి తీరి వుండాలి కదా? అట్లా జరక్కుంటే ఆ ఎన్నిక చెల్లదు గదా? తాను ముందుగా సలహా ఇవ్వక, రిజర్వేషన్లకు కాంగ్రెస్ నిబంధనావళిలో అవకాశం లేక, స్వేచ్ఛగా జరిగిన ఎన్నికలను కాంగ్రెస్ అధ్యక్షుడు ఆక్షేపించడం సమంజసంగా లేదు. ఆయన అంత బహిరంగంగా అసంతృప్తిని వెలడించడాన్ని బట్టి ఎన్నిక తీరు ఆయనకు ఆమోద యోగ్యంగా లేదని వూహించవలసి వస్తున్నది.

ఎన్నిక అంటే అటు వంటి లొటుపాట్లు, సమతూకాలు సమైక్య వాతావరణం వుండదనే కాబోలు, ఏ.ఐ.సి.సి. ప్రెసిడెంటుకు అధికారమిచ్చి, ఎన్నిక పేరుతోనే నామినేషన్ సాంప్ర దాయం కొనసాగుతున్నది. దానికి స్వస్తి చెప్పి, బలహీన వర్గాల వారికి కూడా ఎన్నిక ద్వారా భర్తీ కావలసిన స్థానాలలో రిజర్వేషన్లు ఏర్పాటు చేసిన పిమ్మట ఎన్నిక జరిపివుంటే బాగుండేది. అదీ అదీ లేకుండా ఆక్షేపించడంలో అర్థం లేదు.

విద్యా విషయాల్లో, ముఖ్యంగా, వున్నత సాంకేతిక విద్యావిషయాల్లో రిజర్వేషన్ల వల్ల ప్రమాణాలు పడిపోతున్నాయని, కంట్రాక్టర్లు తదితరుల దోపిడికి తోడు, సాంకేతిక నిపుణత లోపించడం అందుకు ఒక



తిరుపతి ప్లీనరీ ప్రాంగణంలో మయసభ నిర్మించిన మాగుంట సుబ్బరామ రెడ్డిని మెమెంటోతో సత్కరిస్తున్న ప్రధాని పి.వి. నరసింహారావు. మధ్యలో కాంగ్రెస్ కార్యదర్శి జనార్దన పూజారి.

కారణమని, పాలనావ్యవహారాల్లో సమర్థత లోపానికి కూడా రిజర్వేషన్లే కారణమనే అభి ప్రాయం ప్రబలంగా వుంది. సాంఘిక న్యాయాన్ని బట్టి, బలహీనులకు ప్రోత్సాహం కల్పించ వలసిన నైతిక బాధ్యత ప్రభుత్వాల మీద వున్నది. రాజ్యాంగ నిర్దేశం కూడా వుంది కాబట్టి ఎవరికి ఎటువంటి అభి ప్రాయాలున్నా రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు జరిగి తీరవలసిందే. కాని రాజకీయ పార్టీ ఎన్నికలలో రిజర్వేషన్లు అసంబద్ధం కాదా? గతంలో ఎన్నిక ద్వారా వచ్చిన కాంగ్రెస్ నాయకులు లేరా? కాంగ్రెస్ వాదుల గౌరవాదరాలను చూరగొని అందరి కంటే ఎక్కువ ఓట్లతో ఎన్నికైన వారు లేరా? పార్టీలో తమ సేవతో, స్థాయితో, అనుభవంతో, ప్రయోజకత్వంతో, పరిణతితో, ప్రేమా భిమానాలతో బలహీన వర్గాల వారు పార్టీ పదవులకు ఎన్నిక ద్వారా రాగలిగి వుండాలి. అన్ని రంగాలలో అటువంటి పరిణామమే అభిలషణీయం, ఆరోగ్యకరం.

కార్యవర్గ ఎన్నికలకు సంబంధించి పి.వి. వ్యాఖ్య వల్ల ఎన్నికైన పదిమందిలో ఇది వ్రాస్తున్న సమయానికి ఐదు మంది తమ కార్యవర్గ సభ్యత్వాలకు రాజీనామా యిచ్చారు. అందులో మొట్టమొదటి వాడు ప్రధాని రాజకీయ సలహాదారు జితేంద్ర ప్రసాద్ కావడం వల్ల – రాజీనామాలు స్వచ్ఛందమా కాదా అనే సందేహం కలుగుతున్నది. ఈ విధంగా ఇంకా కూడా రాజీనామాలు జరుగుతాయో లేదో చెప్పలేము. అధ్యక్షుడు మాత్రం వీటిని ఇంకా ఆమోదించలేదు. బహుశా ఇది ప్రహసనంగానే ముగియ వచ్చు. చివరకు రాజీనామాల వుపసంహరణ జరిగి , అధ్యక్షుని నామినేషన్లలో బలహీన వర్గాల వారికి ప్రాతినిధ్యం కల్పించబడి ఈ సమస్యకు జనగణమన గీతాలాపన జరగ

కొరవ 13 పేజిలో


# సంస్మరణ



పూజ్యులు మా తండ్రి

వల్లపురెడ్డి సుబ్బరామ రెడ్డి గారి

అష్టమ వర్ధంతి 26.4.92 తేది

ఆ కీర్తి మూర్తిని సంస్మరిస్తూ

నివాళి అర్పిస్తున్నాము.

కుమారులు

మరియు కుటుంబ సభ్యులు

ప్రపంచ బ్యాంకు పథకం పరమ దండగ

# ఎర్రమట్టితో వేసే రోడ్లు ఎంతకాలం నిలుస్తాయి?

వెన్నారెడ్డి గారి మేధస్సునుంచి జనించిన ప్రపంచ బ్యాంకు అప్పుతో పల్లెటూళ్ళ రోడ్ల పథకం ఆచరణలో అధ్వానంగా తయారౌతూంది. నెల్లూరు జిల్లాలో ఈ పథకం మొదటి దశక్రింద దాదాపు 70 రోడ్లు నిర్మాణంలో వున్నాయి. బ్రిడ్జిలు, భవనాలు కాక, రోడ్లకే సుమారు 20కోట్ల నిధులు కేటాయించారు. సముద్ర తీరంలో వుండే పల్లెటూళ్ళకు రోడ్లు వేయడం ఈ పథకం; తుఫాన్ సమయంలో సరైన రవాణా సౌకర్యం వుంటే జననష్టం నివారించవచ్చునన్నది ఉద్దేశ్యం. పనులు పంచాయితీరాజ్ శాఖకు అప్పచెప్పారు. ఆ శాఖలో ఎస్టిమేషన్లకు పాటించే ధరలు ఓబాయకాలం నాటివి. దశాబ్దాలు గడుస్తున్నా రేట్లుమార్చరు. వస్తువుల ధరలు మాత్రం దినదినానికి పెరిగి పోవడంతో ఎస్టిమేషన్లు కాగితాల వరకే పరిమితమవుతున్నాయి. అధరల అంచనాతో రూపొందించిన పనులు ఆచరణ కొచ్చేసరికి కాంట్రాక్టర్లకు అలివికాకుండా పోతున్నాయి.

ఈ రోడ్ల పరిస్థితి అంతే! ఏదో అంచనాతో కాంట్రాక్టర్లు 30, 40 శాతం అధిక రేట్లకు టెండర్లు వేశారు. తీరా పని జరిపించబోయే సరికి ఆ అంచనాలకు, ఆచరణకు పొంతనే లేదు. ఒక కాంట్రాక్టరు 11 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి రోడ్డు వేశాడట; బిల్లు 8లక్షల 50వేలకు వచ్చింది. నష్టం చూసుకొని గుండె జారుకొని, డిపాజిట్లు వదిలేసి పారిపోవడానికి సిద్ధమైనాడట.

దీని ఫలితంగా రోడ్ల నాణ్యత పరమ నాసిరకంగా తయారౌతూంది. టెండరు నిబంధనల ప్రకారం 40, 50 కిలోమీటర్ల దూరంలోని క్వారీలనుంచి కంకర, గులక తోలాలి. అక్కడి నుంచి తోలితే ఇల్లుల మ్మవలసి వస్తుందనే భయంతో వారు దగ్గరలోని చెరువుల నుంచి, తిప్పల నుంచి, గులక, కంకర తోలుతున్నారు. దానిలో గ్రావెల్ పాలుకంటే ఎర్రమట్టి వంతు ఎక్కువ.; కంకర పేరేగాని పాతిక శాతం కూడా రాళ్ళు వుండవు. ఆ మట్టి మశానంతో వేసే రోడ్లు ఎంతకాలం వుంటాయి? ఒక వాన పడితే రోడ్లు మాయం కావడం ఖాయం. పెట్టే కోట్లు దండగ; కాంట్రాక్టరుకు లాభం లేదు; గ్రామస్థులకు ఉపయోగం లేదు; పర్సంటేజీలు దండిగా దండుకొనే అధికారులు మాత్రం బాగుపడుతున్నారు. ఇదే పద్ధతిలో ఈ పనులు అమలు జరిగితే మాత్రం పథకమే నిర్వీర్యం పౌతుంది; ప్రభుత్వానికి అప్పుమాత్రం మిగులుతుంది.

ఈ బాధలు తెలియని గ్రామస్థులు మాత్రం తమ రోడ్లు అధ్వాన్నంగా వేస్తున్నారని, ఎర్రమట్టి కుమ్మరిస్తున్నారని అలజడి చేస్తున్నారు. ఫిర్యాదులు పంపుతున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ పరిస్థితి అర్థం చేసుకొని, ప్రభుత్వానికి నచ్చజెప్పి, పనుల నిర్వహణలోని లోటుపాట్లు కష్టనష్టాలపై అధ్యయనం జరిపించి, తగు చర్యలు చేపడితే తప్ప పరిస్థితి మారదు; పెట్టే ఖర్చుకు తగిన పని జరగదు.

## జిల్లా వార్తలు

### వల్లూరు సభలు

ముత్తుకూరు మండలం వల్లూరు లో నూతనంగా కట్టిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని కోపరేటి 5 బ్యాంకు ఛ… వేమారెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే శ్రీ

కొరవ 11వ పేజిలో

# నెల్లూరు పెద్దాస్పత్రి అవినీతి రోగానికి మందు కనిపెట్టలేరా?

నెల్లూరు పెద్దాస్పత్రి అధ్వాన్న స్థితి గురించి ఇప్పటికి చాలా సార్లు వ్రాశాము. ప్రభుత్వం తరఫున ఏదో చిన్న విచారణ కూడా జరిగింది. కాని పరిస్థితిలో మార్పు లేదు. రోజారోజుకూ మరింత దీనావస్థగా తయారు కావడం తప్ప, చక్కబడటం లేదు. ఆస్పత్రి మొత్తం అవినీతి రోగంతో కుళ్ళిపోయి వుంది; మందు మాకులకు లొంగని భయంకర అంటు వ్యాధివలె అలుముకొని వుంది. ఆస్పత్రి అధినేతపైనే ప్రధానంగా ఆరోపణలు విన వస్తున్నాయి.

ఆపరేషన్ థియేటర్‌కు అవసరమయ్యే పరికరాలు ఈమధ్య 80వేలకు కొనుగోలు చేశారట. ఈ కొనుగోలుకు అసలు సర్జికల్ శాఖనుంచి రిక్విజిషన్ వున్నట్లు లేదు. అవసరమా, కాదా అన్న పరిశీలన జరగలేదు. ఇంకొక పక్క అత్యవసరమైన ప్రాణాధార మందులు మాత్రం ఆస్పత్రి నుంచి అదృశ్యమైపోతున్నాయని ఆరోపణ. గత సంవత్సరం నుంచి ఆపరేషన్ థియేటర్లో యాంటి సెప్టిక్ లోషన్, దూది వంటివి లేవట. చేతులు కడుక్కొను సబ్బు లేదట. సెలైన్ ఎక్కించే పరికరాలు కరువు. ఇన్‌పేషంట్లకు ప్రిస్క్రిప్షన్ వ్రాసి బయటనుంచి మందులు తెచ్చుకో మంటున్నారు. కొనే మందులన్నీ ఏమైపో తున్నాయో ఆ పరమాత్ముడికి తెలియాలి!

సూపరింటెండెంట్ గారికి సంబంధించి వ్యక్తిగత ఫిర్యాదులూ వున్నాయి. నిబంధనల ప్రకారం ఆయన

**అవసరమైన మందులకు కరవు - పనికిరాని పరికరాలకు వేలల్లో ఖర్చు! పెద్ద డాక్టరు పైనే ఫిర్యాదుల పరంపర!**

ఆస్పత్రి క్వార్టర్‌లో వుండాలి; … దాన్ని ఖాళీగా పెట్టి స్వంత ఇంట్లో వుంటూ, రెంట్ తీసుకొంటున్నాడట. ఆఫీసు ఫోను, స్వంత ఫోన్లు రెండింటికీ ఆస్పత్రిచేత బిల్లు కట్టిస్తున్నారన్నది ఇంకొక ఫిర్యాదు. ఈ మధ్య 8 వేలు విలువచేసే ఖాళీ సెలైన్ సీసాలు రు 400 లకు అమ్మేశారట. ఈ

కొరవ 11వ పేజిలో


## శ్రద్ధాంజలి



మా తండ్రి

## నెల్లూరు శేషారెడ్డి గారు

20.4.1992 తేది సోమవారం స్వర్గస్థులైనారు.
వారి ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

### వారి ఉత్తరక్రియలు

29.4.1992 తేది బుధవారం శిలాప్రతిష్ఠ
30.4.1992 తేది బేస్తవారం శిలోద్వాసన (పెద్దకర్మ)
నెల్లూరు రామమూర్తి నగర్‌లో మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులు తెలియగోరుతాము.

నెల్లూరు రమణా రెడ్డి
నెల్లూరు దశరథ రామి రెడ్డి

# మద్రాసు ఇండస్ట్రియల్ కెమికల్ ఏజెన్సీస్

4 – సెకండ్ లైన్ బీచ్, మద్రాసు 600 001

## 29.4.1992 తేది రజతోత్సవం

మద్రాసు, మార్షల్స్‌రోడ్డులోని రాజా ముత్తయ్య హాలు నందు జరుగును.
ఈ సంతోష సమయంలో అందరికీ ఇదేమా

## ఆహ్వానం

సభాధ్యక్షులు

**శ్రీ కె. రామమూర్తి**

ఎక్సిక్యూటివ్ డైరెక్టర్, కెమికల్స్ & ప్లాస్టిక్స్ ఇండియా లి., మద్రాసు

సభా ప్రారంభకులు

**శ్రీ కె.ఆర్.వి. సుబ్రహ్మణ్యన్**

మేనేజింగ్ డైరెక్టర్, కలర్‌కెమ్ లిమిటెడ్, బొంబాయి

ముఖ్యఅతిథి

**శ్రీ పి. ఓబుల్‌రెడ్డి**

ప్రముఖ పారిశ్రామికవేత్త

మా ఈ సంస్థ స్థాపనకు మూలకారకులు, శ్రేయోభిలాషి

**శ్రీ ఎన్.ఆర్. రెడ్డి గారికి**

సన్మానం జరుగును.

అందరికీ ఆహ్వానాలు పంపాము. చేరకున్న మమ్ము మన్నించి ఇదే
మా స్వంత పిలుపుగా భావించి, విచ్చేసి, ఆశీర్వదించండి.

-- ఏనుగ సీతారామరెడ్డి
జనరల్ మేనేజరు

*With Best Compliments from:*

GAJALAXMI (Bangalore) DYES & CHEMICALS, BANGALORE
KAMAKSHI COLOUR COMPANY, MADRAS
SRI SRINIVASA COLOURS, MADRAS

# నెల్లూరు రాజకీయాలు
## విశ్వకుడు

జానకిరాం

గనుల మంత్రి శ్రీ మాదాల జానకిరాం 22తేది ఉదయగిరి,23తేది చేజర్ల, తూర్పు కంటం పాడులలో పర్యటించి ఈ రోజు (24తేది)నెల్లూరు వచ్చారు. సాయంత్రం గుంటూరు వెళ్తారు.

### శుభాకాంక్షలు

29తేది మద్రాసులో రజతోత్సవం జరుపుకోబోతున్న 'మద్రాసు ఇండస్ట్రియల్ కెమికల్ సర్వీసెస్' సంస్థకు మా హృదయ పూర్వక శుభాభినందనలు తెలియజేస్తున్నాము. అది స్వర్ణోత్సవం వంటివి మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షను కూడా మనసారా అభిలషిస్తున్నాము.

ఈసంస్థ ఈ నాడు పాతికేళ్ళ పండుగ జరుపుకొంటున్న సమయంలో మా మాట వినిక్కి మిగులుతున్నది. ఈ సంస్థ ఇంత మహావృక్షంగా పెరిగి పెద్దైనదంటే దాని అభివృద్ధి వెనుక దాని అధిపతి శ్రీ విసుగ సీతారామరెడ్డి దీక్ష, పట్టుదల, నిరంతరకృషి, దివారాత్రులు తేడా ఎరుగని శ్రమ, మనిషిలోని మంచితనం, నిజాయితీ, నిలకడ స్వభావం, నిష్కపటం, నిరాడంబరత, స్నేహశీలత వంటి సుగుణ పుంజాలు ఎంతగా దోహదకారులై వుంటామనన్న సంగతి దృశ్యమానమవుతుంది. ఇంత వున్నత స్థితికి వచ్చినా పాతికేళ్ళముందునాటి మామూలు సీతారామరెడ్డి మనకు నేడు సాక్షాత్కరిస్తారు. ఆతని సభ్యత సంస్కారాలను చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుంది. పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ ఈ విధంగా వుంటే, పర్లవసమ్యానికి అస్కారమే వుండదు గదా అనిపిస్తుంది.

మద్రాస్ ఇండస్ట్రియల్ కెమికల్ సర్వీసెస్ విజయ సారధి శ్రీ సీతారామరెడ్డికి మా హృదయాభినందనలు. రజతోత్సవం జయప్రదంగా జరగాలని కోర్కె.

### కావలి మెజిస్ట్రేట్

కావలి మేజిస్ట్రేట్ శ్రీ వి. నాగేశ్వరరావు పై వ్యక్తిగత నిందా రోపణలతో కరపత్రాలు విడుదల వుతున్నాయి. ఆందోళనా చేస్తున్నారు. మేజిస్ట్రేట్ తోడరుడు మార్చి 28తేది కావలి ఆర్‌టిసి బస్టాండ్‌లో మిరప కాయల బస్తాలు బస్సైనుంచి దించే విషయంలో కూలీలతో ఘర్షణ పడ్డారట. ఇది తెలిసి, మేజిస్ట్రేటు పోలీసుల ద్వారా ఆ కూలీలను పిలిపించి, గదిలో పెట్టి కొట్టారని ఆరోపణ. దానిపై పోర్టర్ల సంఘం ఆందోళనకు దిగింది. మాజీ ఎమ్మెల్సీ శ్రీ ఎం. మాధవరావు దీనిపై రాజకీయ ఉద్యమం లేవదీసారు. న్యాయ వాదులూ రంగంలోకి దిగారు. ఒక పక్షం మేజిస్ట్రేటును సమర్థిస్తూ కోర్టులు బహిష్కరిస్తే, మరొక పక్షం వ్యతిరేక వైఖరి నవలంబించింది. కరపత్రాలు జోరుగా విడుదలౌతున్నాయి. పోలీసు అధికారులు జోక్యం చేసుకొని రాజీ యత్నాలు చేయబోతున్నారు.

న్యాయాధికారులు ఇట్లా వివాదా స్పదం కావటం దురదృష్టకరం.

### ఎమ్మెస్‌రెడ్డి అభినందనలు

కాంగ్రెస్ ప్లీనరీ నిర్వహణలో నిద్రాహారాలు మాని పని చేసిన శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి గారిని, ఈ మాయాబజార్ సృష్టికి మూలకర్త అయిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్ జనార్దనరెడ్డిని, సినీ నిర్మాత శ్రీ ఎమ్మెస్‌రెడ్డి పద్యరూపంలో అభినంది స్తున్నారు. మచ్చుకు ఒకటి –

మంచు కొండవంటి మాగుంట ప్రతిభకు
పద్మనాభరెడ్డి పట్టుదలకు
మాన్య ముఖ్యమంత్రి మహిత ధీశక్తికి
ఆవిలాల సభలు ఆనవాళ్ళు.

### రోడ్లకు 11కోట్లు

జిల్లాలో తుఫాన్ దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకు ప్రభుత్వం 10కోట్లా 72లక్షలు మంజూరు చేసింది; చిన్నచెరువుల రిపేరుకు కోటి 97లక్షలు ఇచ్చారు.

### పెళ్ళకూరు అస్వస్థత

శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి అస్వస్థతకు లోనై కోలుకుంటున్నారు. ఇప్పటివరకు అనారోగ్యమనేది ఎరుగని చురుకైన వ్యక్తి ఆయన.

ఆయన అభిమానంతోటి పరామర్శ మర్యాదకుపోయి మాట్లాడించి విశ్రాంతికి భంగం కల్గించడం కంటే ఆయనవద్దకు ప్రస్తుతం పోకుండడం ఆయన స్వస్థతకు సహాయపడినట్లవుతుంది.

### నివాసాల మధ్య శ్మశానం

చంద్రమౌళి నగర్‌లో ఫారెస్టు కార్యాలయ సముదాయ నిర్మాణానికి తూర్పుగా రైలుకట్టక్రింది ప్రదేశం శ్మశానంగా వుపయోగపడుతున్నది. పూర్వం నుంచీ అభివృద్ధి చెందక ముందు విరివిగా వున్నపుడు శ్మశానంగా వుండివుండేది. ఇప్పుడు అదంతా జనవాసమైంది. రోజూ అక్కడ శవదహనం జరుగుతూంటే చుట్టుపక్కల కాపురాలున్నవారు కపుగు వాసనకు తట్టుకోలేక పోతున్నారు. ఖననం కూడా అక్కడ జరుగుతున్నది. స్త్రీలు పిల్లలు భయపడుతున్నారని అక్కడి వారిగోడు.

ఆ ప్రాంతాలకుకూడా ఒక శ్మశానం అవసరమేగాని నివాసప్రదేశంలో వుండడం మాత్రం ఆరోగ్యకరంకాదు!

తరువ 8 పేజిలో


మ్యారేజి సీజన్‌కు లేటెస్ట్ సూటింగ్స్, షర్టింగ్స్, రెడిమేడ్ గార్మెంట్స్ వచ్చి ఉన్నవి.







CROWN-TV
With Technical assistance from NEC Japan
అథరైజ్డ్ డీలర్: నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు
స్టీరియో సౌండ్స్
ఇందిరాగాంధీ బిల్డింక్ ఎదురుగా
ట్రంక్‌రోడ్, నెల్లూరు
ఫోన్ 5428

ఇల్లు బాడుగకు ఇవ్వబడును

నెల్లూరు సుబేదారు పేట పూర్గా పోరూమ పక్కవీధిలో (ప్రస్తుతం రావ్ హాస్పిటల్ వున్న యిల్లు) 8 రూములు, కార్ పార్కింగ్ కల్గిన క్రింది పోర్షను 40 అంకణముల కట్టుబడి అన్ని వసతులు గల యిల్లు నర్సింగ్ హోంలకు, కోచింగ్‌సెంటర్లకు ఆఫీసులకు అనుకూలమైనది బాడుగకు యివ్వబడును. వివరములకు

డాక్టర్ యం. చలపతి రావు, రిటైర్డ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి
15/359, సుబేదారుపేట, నెల్లూరు. ఫోన్ నెం. 25595, 26010

ముచ్చటైన ప్రింటింగ్

వాల్‌పోస్టర్లు, పుస్తకాలు, బ్రోచర్ల పని ఏదైనా అందంగా ముద్రించి, సకాలంలో అందిస్తాం.

శివరాం ఆఫ్‌సెట్ ప్రింటర్స్
విజయగోపాలపురం, నెల్లూరు-524 002
ఫోన్స్: 28029,29661,25929.


నెల్లూరు మునిసిపాలిటీ

ఆర్.సి. నెం. 3211/92-F-I తేది 25-4-1992

## వేలము ప్రకటన

నెల్లూరు పురపాలక సంఘ ఆయుర్వేద మరియు యునాని ఆసుపత్రికి సంబంధించి, చిన్న, పెద్ద 6352 ఖాళీ సీసాలను పురపాలక సంఘ కార్యాలయము నందు 4-5-1992 ఉదయం 11-00 గంటలకు క్రింది సంతకము చేసిన వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

జి. రామనారాయణ రెడ్డి
కమీషనరు


ప్రియా సిమెంట్ వినియోగదారులకు శుభవార్త!

కంప్యూటర్ టెక్నిక్‌తో డ్రైప్రాసెస్‌లో గట్టిదనం, నాణ్యత, పొదుపుగల సిమెంట్ తయారు చేసిన నిర్మాతలుగా పేరు పొందిన

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్‌వారు

ఇప్పుడు ఎక్కువ గట్టిదనం చాలా పటిష్టమైన నిర్మాణానికి

43 గ్రేడ్ సిమెంట్

ఉత్పత్తి చేసి అమ్మకాలు మొదలుపెట్టారు.

వినియోగదారులకు వారుఖర్చుపెట్టిన ప్రతి రూపాయికి పూర్తివిలువ యివ్వగలిగింది ప్రియా సిమెంట్ మాత్రమే.

సాధారణ పోర్టులాండ్ సిమెంట్ 43 గ్రేడ్

అంటే మరింత గట్టిదనం! మరింత పొదుపు! మరింత నాణ్యత!



సిమెంట్ రంగంలో రారాజు
ప్రియా సిమెంట్

Priyadarshini Cement Ltd.
RAJBHAVAN ROAD, HYDERABAD – 500 482

## ఇళ్ళు అమ్మబడును

నెల్లూరు టౌన్, బాలాజీ నగర్, 15 వ అడ్డ రోడ్డు, డోర్ నంబర్ 30/389 లో 27అంకణాల స్థలం, అందులోని 8 అం. సిమెంట్ రేకుల ఇల్లు, 5 అంకణముల విడవలి ఇళ్ళు అమ్మబడును.

ఏ.వి. రమణయ్య
సీనియర్ అసిస్టెంట్, రేడియో ఇంజనీరు ఆఫీసు
17/48, తిప్పరాజువారి వీధి, నెల్లూరు - 524 001.



## న్యూటన్ కోచింగ్ సెంటర్

VRC సెంటర్, చాకలివీధి, నెల్లూరు - 524 001

సీనియర్ ఇంటర్మీడియట్ లాంగ్‌టర్మ్ బ్యాచ్
M.P.C., Bi.P.C.
(Telugu & English Medium)
క్లాసులు ప్రారంభం - MAY 1st

పాలిటెక్నిక్ ఎంట్రన్స్ క్లాసులు
15-5-1992 ప్రారంభం



స్థాపితం:1990 Regd NO. 180/91

## భావోదయ విద్యామందిర్

2-వీధి, హరనాథపురం, నెల్లూరు- 524 003. Ph: Sch. 28781, Res. 24424
(C.B.S.E.సిలబస్‌తో ఇంగ్లీషు మీడియం స్కూలు)
L.K.G. నుండి 7-వ తరగతి వరకు

దిగ్విజయంగా రెండు సంవత్సరములు పూర్తి చేసుకొని, మూడవ విద్యాసంవత్సరములో అడుగు పెడుతున్న తరుణంలో మా విద్యార్థుల తల్లిదండ్రులకు, మా శ్రేయోభిలాషులకు

### అభివందనములు

అడ్మిషన్లు ప్రారంభం: 13-5-1992
స్కూలు పునఃప్రారంభం: 3-6-1992
హాస్టలు వసతి, వ్యాను సౌకర్యము కలదు.
పూర్తి వివరములకు
మా సంస్థను ఉదయం 9 గం.లనుండి
సాయంత్రం 6 గం.ల లోపు సంప్రదించండి.

చివుకుల మాలకొండయ్య
B.SC., B.L., D.S.S.A.,
ప్రెసిడెంట్

చివుకుల సహన, M.A.,
సెక్రటరీ&కరెస్పాండెంట్.




## నెల్లూరు ముచ్చట్లు

గ పెం శరవ

అక్కడ కూడా దహన కార్యక్రమాలు నిషేధించి, ప్రత్యామ్నాయపు స్థలాన్ని చూపడం అవసరం.

కలెక్టరు గారు మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు కూడా కాబట్టి, ఈ ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకోగలరని ఆశిస్తాము.

### మరణాలు

నెల్లూరు -ఎస్.వి. ఫైనాన్స్, ఎస్.వి. ఇంజనీరింగు కంపెనీల అధిపతి శ్రీ నెల్లూరు దశరథరామిరెడ్డి తండ్రి 80ఏళ్ళ వృద్ధుడు శ్రీ శేషారెడ్డి, 20తేది గుండెపోటుతో కాలధర్మం చెందారు.

ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

× ×

నెల్లూరు ప్రముఖుడు, వ్యాపారవేత్త ,అన్నదాన సమాజ స్థాపకుడు ఐతా సుబ్బరాయుడు గారు 19తేది దివంగతులైనారు. సుబ్బరాయుడు భార్య మరణంతో వికలిత మనస్కుడై వ్యాపారం మానివేసి, ద్వితీయ కళత్రం తోటి హృషీకేశ్ పోయి ఆశ్రమజీవితం గడుపుతుండినాడు. ఆయన పెంపుడు కుమారుడు రామచంద్రరావు విప్రోలో ఇంజనీరు.

పై కుటుంబాల వారికి మా సంతాపం తెలియజేస్తున్నాము.

### నీటిమట్టం

| | |
|---|---|
| కనిగిరి రిజర్వాయరు | 16.9 అ |
| సర్వేపల్లి రిజర్వాయరు | 6.2 అ |
| నెల్లూరు చెరువు | 13.3 అ |

### నెల్లూరు బజారు

మొలగొలుకులు

| | |
|---|---|
| 9672 పాతవి | 3500/- |
| 9672 క్రొత్తవి | 2800/- |
| 9674 పాతవి | 3600/- |
| 9674 క్రొత్తవి | 3000/- |
| ఐ.ఆర్. 20 | 2400/- |
| మొలగొలుకు బియ్యం 70కి | 520/- |

## నాలుగడుగుల అరటి గెల



తోటపల్లి గూడూరు మండలం పేదూరు గ్రామరైతు శ్రీ అల్లారెడ్డి రాఘవరెడ్డి తోటలో కాచిన అతి పెద్ద అరటి గెల ఇది. నాలుగడుగుల ఎత్తు, దాదాపు 480 కాయలున్నాయి. ఇది అమృతపాణి రకం. ఇదే తోటలో ఇదివరకు కాసిన రెండు పెద్ద గెలలకు ఆయనకు నెల్లూరు, హైదరాబాదు వ్యవసాయ ప్రదర్శనలలో ప్రథమ బహుమతి లభించింది. వరుసగా 3 సంవత్సరం ఆయన అరటితోట పెంచుతున్నారు.

రాఘవరెడ్డి గారికి మా అభినందనలు.

## ఉద్వాసనలు

(మొదటి పేజీ కొరవ)

వుంది. ఈ అదృష్టమంతు దివరో మరి!

* * *

జి.ప్ర.వ. ఛైర్మన్లకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను హైకోర్టు రద్దు చేయడం, వారి పదవీకాలాన్ని పొడిగించడం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టింది. కోర్టులో కేసు పరిశీలనలో వున్నపుడు ఆర్డినెన్సు జారీచేయడాన్ని న్యాయమూర్తులు తీవ్రంగా భావించారు. రాష్ట్రంలో అధికశాతం పంచాయితీ సంస్థలు తెలుగు దేశం స్వాధీనంలో వున్నాయి. వారిని అట్టే వుంచి ఎన్నికలు జరపటమంటే కాంగ్రెసుకు అననుకూలత క్రిందే లెక్క. ఎన్నికలు జరపకుండా వారిని ఒట్టే పదవులలో కొనసాగించడం ప్రభుత్వానికి అప్రతిష్ఠ. ముఖ్యమంత్రికిది పెద్ద సమస్యే!







## అమ్మబడును

నెల్లూరు సంతపేట, తూకుమాను పేటలో 24 అంకణముల ఖాళీ స్థలం అమ్మబడును. వివరములకు

బి. వెంకటేశ్వర్లు
బి.యిడి. కాలేజి ఎదురుగా
సంతపేట - నెల్లూరు
ఫోన్: 26433


## సంతాపం

శ్రీ పాడురంగ అన్నదాన సమాజ స్థాపకుడు

శ్రీ అయితా సుబ్బరాయుడు గారి

మరణం మాకు తీరని లోటు. భగవంతుడు వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.

పి. గురూజీ
శివరాం ప్రింటర్స్, నెల్లూరు

## ఉత్తర క్రియలు

### పెనుబాక శంకర రెడ్డి గారు

విరువూరు

అకస్మాత్తుగా 20-4-1992 తేది సోమవారం స్వర్గస్థులైనారు.
వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

30-4-1992 తేది పెద్దకర్మ

విరువూరులో మా స్వగృహమున జరుగును


| | |
|---|---|
| భార్య: | శాంతమ్మ |
| కుమారులు: | భక్తవత్సల రెడ్డి, రవికుమార్ రెడ్డి, సురేంద్రరెడ్డి |
| కోడళ్ళు: | మంగళ, లక్ష్మిశారద, ఉషశ్రీ |
| కుమార్తె - | సరోజిని - |
| అల్లుడు: | గొట్టిగుండాల భాస్కర్ రెడ్డి |
| మనుమళ్ళు: | రోహిత్, బలరామిరెడ్డి, శివకుమార్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి |
| మనుమరాళ్ళు: | సుధీప్త, లక్ష్మీదీప్తి, కవిత |

# అభినందనలు

## 29.4.1992 తేది రజతోత్సవం జరుపుకొంటున్న

## మద్రాసు ఇండస్ట్రియల్ కెమికల్ ఏజెన్సీస్

మద్రాసు



జనరల్ మేనేజర్

**శ్రీ ఏనుగ సీతారామ రెడ్డి గారికి**

మా శుభాభినందనలు

Mr. M. KNOLL, Marketing Director, Colour-Chem Ltd., Bombay
Smt. MEENA DESHPANDE, Director, Hickson & Dadajee Ltd., Bombay
Sri JAYANT R. DHOTE, Managing Director, Alta Laboratories Ltd., Bombay
Sri OM PRAKASH BHARGAVA, Ammonia Marketing Co., New Delhi
Sri V. MOHAN RAO, Chairman, Sri Sankar Nethralaya, Madras
Sri H.J. DOSHI, Managing Director, Amritlal Chemaux Ltd., Bombay
Smt. S.F. VAKIL, Director, Dai-ichi Karkaria Ltd., Bombay
Sri F.A. VAKIL, Managing Director, General Pharmaceuticals (P) Ltd., Bombay
Sri SANJAY DHOTE, Managing Director, Lona Industries Ltd., Bombay
Sri R.V. RAMANI, Chairman, Asian Peroxides Ltd., Madras
Sri A. SHYAMASUNDARA REDDY, Managing Director, Shyam Vinyls Ltd., Madras
Sri B. VISWANATHA REDDY, Managing Director, B.N.K. Press Pvt. Ltd., Madras
Smt. AKKAMMA KRISHNAMURTHY, Vice-President, Andhra Mahila Sabha, Madras
Sri E.K. LINGAMURTHI, Vice-President, Tamilnadu Dyes & Chemicals Merchants Association, Madras

## పెద్దాస్పత్రి

(5 పేజీ కొరవ)

అమ్మకంలో కనీస నిబంధనలు పాటించి నట్లు లేదు. యథారాజా, తథాప్రజా! అజమాయిషీ చేయవలసినవారే ఆరోపణలకు గురవుతుంటే సామాన్య ఉద్యోగులదేముంది? ఎవరికి తోచినట్లువారు, ఎవరికివారే నైనట్లు వారు రోగులను పీల్చుకొని తింటున్నారు. యమలోకపు నరకాన్ని ఇక్కడే చవి చూపిస్తున్నారు.

ఆస్పత్రి ఇంత అధ్వాన్నంగా తయారైవుంటే, నెల్లూరు ఎమ్మెల్యే, మంత్రి ఏమి చేస్తున్నట్లు? ముఖ్యమంత్రి గారైనా జోక్యం చేసుకుని అవినీతిపై దర్యాప్తు జరిపించడంతోపాటు, ఆస్పత్రి అధ్వాన్న పరిస్థితిని చక్కదిద్దాలి. ఏళ్ల తరబడి పాతుక పోయి వున్న ఉద్యోగుల్ని, డాక్టర్లని తక్షణం తరలించ గల్గితే కొంత కుదుట పడుతుంది.

## జిల్లావార్తలు

5 పేజీ కొరవ

పి.వి. శేషారెడ్డి, పంచాయతీ కార్యాలయ భవనాన్ని, 20వ తేది సాయంత్రం ప్రారంభించారు.

చేపలు, రొయ్యల పెంపకానికి రెండు కోట్లు అప్పులివ్వబోతున్నదట కోఆపరేటివ్ బ్యాంకు; ఆ సంగతి చెప్తూ, తీసుకున్న అప్పులు తీసుకున్న పథకాలకే వాడి, సకాలంలో తిరిగి కడితేనే అప్పులిస్తామని. ఏమాత్రం సందేహం కల్గినా ఆయా దొస్పైటిలకు నీటి సౌకర్యమే రద్దు చేస్తామని ప్రకటించారు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి. శ్రీ పి.వి. శేషారెడ్డి – గ్రామాలలో పనులు జరిగే టప్పుడు లోపాలు కన్పడితే కాంట్రాక్టర్లను నిలదీయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు శ్రీ వేమారెడ్డి వెంకట కృష్ణారెడ్డి, స్వాతంత్ర్య సమర యోధుడు, శ్రీ ఈదూరు సుందరరామిరెడ్డి మాజీ సర్పంచ్ శ్రీ దువ్వూరు ఆదిశేషారెడ్డి, తాళ్ళపాడు సర్పంచ్ శ్రీ వి. శేషాద్రిరెడ్డి తదితరులు మాట్లాడారు.

మండల ఉపాధ్యక్షుడు, వల్లూరు సర్పంచ్ శ్రీ డి. రవిచంద్రారెడ్డి తమ గ్రామ సమస్యలు ఏకరువు పెట్టారు. పనులు చేసే కోర్టి చేయలేరని తిట్టేవారు ఎక్కువై పోతున్నారని ఆవేదన పడ్డారు రవి చంద్రయ్య.

## రావూస్ అకాడమిక్స్ వార్షికోత్సవం

కావలి రావూస్ అకడమిక్స్ నాల్గవ వార్షికోత్సవం 13 తేది జరిగింది. జవహర్ భారతి రిటైర్డ్ ప్రిన్సిపల్ శ్రీ జి. గోపాలకృష్ణమూర్తి అధ్యక్షించారు. శ్రీ బి. రాధాకృష్ణ ముఖ్య అతిథి. సంస్థ నిర్వహణలో, విద్యా ప్రమాణాల పరిరక్షణలో చలపతిరావుగారి కృషిని వక్తలు ప్రశంసించారు. శ్రీమతి ఎం. మనోమోహిని బహుమతులు పంచారు. శ్రీ చలపతిరావు అందరికీ వందనాలు చెప్పారు.

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 75.00
ఆరు నెలలకు రూ. 40

ONIDA
CTV - B&W TV - VCR - WASHING MACHINE
ఆథరైజ్డ్ డీలరు
శ్రీదేవి ఏజెన్సీస్
కార్పొరేషన్ బ్యాంక్ ప్రక్కన, ట్రంకు రోడ్డు నెల్లూరు, ఫోన్: 25994
ప్రభుత్వ ఉద్యోగులకు ఋణసౌకర్యము కలదు.

అభినందనలు
మద్రాసు ఇండస్ట్రియల్ కెమికల్ ఏజన్సీస్ (మైకా)
రజతోత్సవం జరుపుకుంటున్న
శుభసందర్భంలో
'మైకా' అధినేత, బంధుమిత్రులకు
చేయూతనిచ్చే సహృదయుడు, స్నేహశీలి,
మిత్రుడు
శ్రీ ఏనుగ సీతారామ రెడ్డి గారికి
శుభాకాంక్షలు అందజేస్తూ
సోమారెడ్డి చిన వెంకు రెడ్డి

అభినందనలు
పరాయి రాష్ట్రంలో అందులోనూ అన్ని విధాలా ఉచ్ఛస్థితిలో వున్న మద్రాసులో
నెల్లూరీయుడు, విద్యార్థికుడు, సంఘసేవకుడు, నిగర్వి, నిరాడంబరుడు, దానశీలి
వ్యాపారవేత్త మీదు మిక్కిలి మా శ్రేయోభిలాషి అభివృద్ధి కారకుడు



శ్రీ ఏనుగ సీతారామ రెడ్డి గారు
నిరాడంబరంగా ప్రారంభించిన
మద్రాస్ ఇండస్ట్రియల్ కెమికల్ ఏజెన్సీస్
మద్రాసు

అన్ని ఇడుములనధిగమించి, వ్యాపార పురోభివృద్ధిలో
ఆంధ్ర, మద్రాసు, కర్నాటక, కేరళ రాష్ట్రాలకు విస్తరించి,
ఎందరికో చేయూతనిచ్చి ఆశ్రయమిచ్చి 29-4-1992 తేదీ 25 సంవత్సరములు
నిండి రజతోత్సవం జరుపుకొంటున్న శుభ తరుణంలో మా హృదయపూర్వక
శుభాభినందనలు అందజేస్తూ,
సీతారామరెడ్డి గార్కి, వారి సంస్థకు దైవం ఆయురారోగ్య,
ఐశ్వర్యాలనిచ్చి కాపాడాలని ప్రార్థిస్తున్నాము.
-- సోమారెడ్డి రమణారెడ్డి
సోమారెడ్డి ప్రభాకర్ రెడ్డి
సోమారెడ్డి రఘుకుమార్ రెడ్డి
మద్రాసు

శ్రీ ఏనుగ సీతారామరెడ్డి వారి కుటుంబ వదాన్యతకు తార్కాణాలు --
* వారి తండ్రి ఏనుగ నర్సారెడ్డి గారి పేర - గూడూరులో లైబ్రరీ & రీడింగ్ రూమ్ నిర్మాణం, మనుబోలులో హైస్కూలు నకు రూ. 20,000/-లు, నెల్లూరు లో పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి గారి ఆస్పత్రికి రూ. 50,000/- లు విరాళాలు.
* వారి తల్లి ఏనుగ రామమ్మ గారి పేర దామరమడుగు హైస్కూలునకు రెండు లక్షలు
* వారి భార్య ఏనుగ సత్యవతమ్మ గారి పేర పడుగుపాడు మహిళా మండలికి రూ.10,000/-; వారి మేనత్త భర్త బద్దెపూడి వెంకట నారాయణ రెడ్డిగారి పేర జమీన్‌రైతు భవనములో ఒక హాలు
* మద్రాసులో ఆంధ్ర సోషల్ & కల్చరల్ అసోసియేషన్‌కు స్వర్గీయ వాహినీ బి.ఎన్.రెడ్డి గారి పేర రూ. 35,000/-; ఎన్. రంగనాథం గారి పేర మద్రాసులోని వేణుగోపాల విద్యాలయం ఆడిటోరియంనకు రూ.40,000/-లు
* మద్రాసు రాజా అన్నామలైపురంలో స్కూల్ బిల్డింగ్‌నకు శ్రీ ఎన్.ఆర్.రెడ్డి గారి పేర రూ.2,25,000/-లు
* మద్రాసులో ఆంధ్ర మహిళా సభ ఆధ్వర్యంలోని వృద్ధుల శరణాలయానికి రూ.1,00,000/-లు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore.